సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి: డీసీపీ

విద్యార్థులకు సూచనలు చేస్తున్న డీసీపీ

వర్ధన్నపేట, మార్చి 5: విద్యార్థులు సైబర్ నేరాలపై అవగాహన పెంచుకొని, అప్రమత్తంగా ఉండాలని జనగామ డీసీపీ రాజేంద్ర మహేంద్రనాయక్ సూచించారు. మండలంలోని ఇల్లంద ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సైబర్‌నేరాలు, సెల్‌ఫోన్ల వాడకంపై బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు, యువకులు పూర్తి సమయాన్ని సెల్‌ఫోన్లకు కేటాయిస్తూ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కొంతమంది సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడి ఆర్థికంగా నష్టపోతున్నారని గుర్తుచేశారు. సైబర్ మోసానికి గురైనట్లు గ్రహిస్తే వెంటనే 100, 1930 టోల్‌ఫ్రీ నంబర్లకు తెలియజేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏసీపీ అంబటి నర్సయ్య, సీఐ శ్రీనివాసరావు, ఎస్సై చందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎస్‌బీఐ ఎదుట రుణగ్రస్తుల ఆందోళన

ఆందోళన చేస్తున్న రుణగ్రస్తులు

రాయపర్తి, మార్చి 5: మండలకేంద్రంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో బంగారం తాకట్టు పెట్టి రుణాలు తీసుకున్న వారు బుధవారం ఆందోళన నిర్వహించారు. మండలంలోని రాయపర్తి, మహబూబ్‌నగర్, పెర్కవేడు, మైలారంతోపాటు పలు తండాలకు చెందిన సుమారు 50 మంది గోల్డ్‌లోన్లు తీసుకున్న ఖాతాదారులు బ్రాంచ్‌కు చేరుకొని తమ పరిస్థితి ఏంటని బ్యాంకు అధికారులను నిలదీశారు. ఈ సందర్భంగా గోల్డ్‌లోన్లు తీసుకున్న గిరుక సాయిరెడ్డి, భూమారెడ్డి, వెంకటేశ్వర్లు, యాకయ్య, లక్ష్మి తదితరులు బ్యాంకు సిబ్బందితో వాగ్వావాదానికి దిగారు. గత నవంబర్ 19న బ్యాంకులో దొంగతం జరిగిందని, సుమారు 19 కిలోల బంగారు ఆభరణాలు చోరీకి గురైనట్లు తెలిపారు. ఇప్పటి వరకు రికవరీ చేయకపోవడంతో తాము మూడు నెలలుగా బ్యాంకు చుట్టూ తిరుగుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. బంగారు ఆభరణాలు చేయిస్తే పది గ్రాములకు రూ. 90 వేల పైమాటేనని, బ్యాంకు అధికారులు మాత్రం తమకు 10 గ్రాములకు రూ. 77,710 చెల్లిస్తామని చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

'బీసీలకు సగం సీట్లు కేటాయించాలి'

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న చంద్రమౌళి

పోచమ్మమైదాన్, మార్చి 5: బీసీలకు సగం సీట్లు కేటాయించిప్పుడే సామాజిక న్యాయం జరుగుతుందని ప్రముఖ కవి, రచయిత రామా చంద్రమౌళి అన్నారు. సామాజిక ఉద్యమకారుడు, ఉపాధ్యాయుడు సాంబశివరావు 78వ జయంతి ఉత్సవాల సందర్భంగా బీసీ వాద సిద్ధాంత అవగాహనతో కూడిన బీసీల సిద్ధాంత గ్రంథం బీసీ మ్యానిఫెస్టో పుస్తకాన్ని పోచమ్మమైదాన్‌లోని నీలిమా నిలయంలో బుధవారం ఆవిష్కరించారు. రాజ్యాంగబద్ధంగా బీసీలకు చెందాల్సిన వాటాపై డాక్టర్ పరికిపండ్ల అశోక్ రాసిన పుస్తకంలో ఎన్నో విషయాలు ఉన్నాయని ఆయన చెప్పారు. పుస్తక రచయిత డాక్టర్ అశోక్ మాట్లాడుతూ రానున్న గ్రామ పంచాయతీ, జడ్పీటీసీ, ఎంపీటీసీ, మున్సిపాలిటీ, కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీ చేయనున్న బీసీ నాయకులకే ఓటు వేయాలని బీసీలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పద్మశాలీ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఆడెపు రవీందర్, క్యాన్సర్ వైద్య నిపుణుడు జనార్దన్, డాక్టర్ రాజేంద్రప్రసాద్, రామరాజు, కృష్ణయాదవ్ పాల్గొన్నారు.

కొమ్మాల జాతరకు వేళాయె

నేడు బ్రహ్మోత్సవాలు షురూ

విద్యుత్ కాంతుల్లో ఆలయం

గీసుగొండ, మార్చి 5: భక్తుల కొంగు బంగారమై కోరిన కోర్కెలు తీర్చే కొమ్మాల లక్ష్మీనర్సింహస్వామి బ్రహ్మోత్సవాలు గురువారం ప్రారంభం కానున్నాయి. నేటి నుంచి 20 రోజులపాటు స్వామి వారి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరగనున్నాయి. ఈ జాతరలో ప్రభలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. నేడు రాత్రి 8 గంటలకు అధ్యయనోత్సవం, 7న సుప్రభాత సేవ, 8న నిత్యవిధి, 9న సూత్తం దాది, 10న నిత్యహోమం, 11న నిత్యవిధి, 12న నిత్యహోమం, 13న పర్వత బలి గరుడ వాహన సేవ, 14న పూర్ణాహుతి, 15న అర్చనలు, 16, 17న స్వామి వారికి భక్తులు మొక్కుల చెల్లింపు, 18న రథోత్సవం, 19న స్వామి వారి పారువేట, 20 శతఘటాభిషేకంతో జాతర ముగుస్తుందని ఈవో నాగేశ్వర్‌రావు తెలిపారు.

సృష్టిలో మహిళల పాత్ర చాలా గొప్పది

సమావేశంలో మాట్లాడుతున్న నవీన్

నర్సంపేట, మార్చి 5: ఈ సృష్టిలో మహిళల పాత్ర చాలా గొప్పదని, వారికి సాటెవరూ లేరని నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ అన్నారు. పట్టణంలోని కస్తూర్బా మహిళా మండలి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహిళా సాధికారత కమిటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం వేడుకలు నిర్వహించారు. స్త్రీలు వంటింటికే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో రాణించాలని నవీన్ సూచించారు. ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు అని, స్త్రీ విద్య ఆవశ్యకతను ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. కార్యక్రమంలో కస్తూర్బా మహిళా మండలి అధ్యక్షురాలు అరుణ, ప్రధాన కార్యదర్శి గొర్రె రాధ, అంగన్‌వాడీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు నల్లా భారతిరెడ్డి, ప్రముఖ గైనకాలజిస్ట్ పి.భారతి, సీడీపీవో మధురిమ, డిగ్రీ కళాశాల మహిళా సాధికారత కమిటీ కన్వీనర్ రజిత, పాకాల మహిళా బ్యాంక్ అధ్యక్షురాలు పెండెం రాజేశ్వరి, కార్యవర్గ సభ్యులు జయప్రద, సరళ, అన్నపూర్ణ, ఉమాదేవి, శ్యామల, తేజమ్మ, శిరీష, కవిత, కళావతి పాల్గొన్నారు.

మొక్కలను సంరక్షించాలి

నర్సరీలోని మొక్కలను పరిశీలిస్తున్న కల్పన

దుగ్గొండి, మార్చి 5: నర్సరీల్లో మొక్కలు ఎండిపోకుండా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డీసీవోకే కల్పన సూచించారు. మండలంలోని కేశవాపురం, లక్ష్మీపురంలో బుధవారం ఆమె నర్సరీలను పరిశీలించి సూచనలు చేశారు. అలాగే, డంపింగ్ యార్డులను తనిఖీ చేశారు. ఎంపీవో శ్రీధర్‌గౌడ్, కార్యదర్శులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలు షురూ

- తొలిరోజు 267 మంది గైర్హాజరు
- ఎల్‌బీ కళాశాలలో ఒకరు డిబార్

నర్సంపేట: పట్టణంలో పరీక్షలకు హాజరైన విద్యార్థులు

గిర్మాజీపేట, మార్చి 5: జిల్లావ్యాప్తంగా బుధవారం ఇంటర్ పరీక్షలు ప్రారంభమైనట్లు డీఐఈవో శ్రీధర్‌సుమన్ తెలిపారు. ఇంటర్ ఫస్టియర్ తెలుగు/సంస్కృతంలో (5175/5372) 197, ఒకేషనల్ కోర్సుల్లో (824/894) 70 మందితో కలిపి మొత్తం 267 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు డీఐఈవో తెలిపారు. వరంగల్‌లోని ఎల్‌బీ కళాశాలలో సంస్కృతం పరీక్షలో మాల్‌ప్రాక్టీస్ చేస్తున్న విద్యార్థిని డిబార్ చేసినట్లు వెల్లడించారు. పర్యవేక్షణ బృందాలు పలు పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశాయని డీఐఈవో పేర్కొన్నారు. వరంగల్ సీపీ అంబర్ కిశోర్ ఝా ఎల్‌బీ కళాశాలలో పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేశారు. సీసీ కెమెరాల ఏర్పాటు, సౌకర్యాలను పరిశీలించారు. ఆయన వెంట ఏసీపీ నందిరాంనాయక్, మట్టెవాడ సీఐ గోపి, సిబ్బంది ఉన్నారు.

మొదటి రోజు ప్రశాంతం

నర్సంపేట/గీసుగొండ/ఖానాపురం/రాయపర్తి: మొదటి రోజు ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని అధికారులు తెలిపారు. నర్సంపేటలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, టీఎస్‌ఎస్‌డబ్ల్యూఆర్ జూనియర్ కళాశాల, ఎస్‌ఆర్ ఒకేషనల్ కాలేజీ, లక్నేపల్లిలోని బాలాజీ జూనియర్ కళాశాలలో విద్యార్థులు పరీక్ష రాశారు. అలాగే, గీసుగొండ మండలంలోని కోనాయిమాకుల ప్రభుత్వ జూనియర్ కళాశాల, మోడల్ స్కూల్, జూనియర్ కళాశాల, కేజీబీవీలో 325 మందికి 8 మంది గైర్హాజరైనట్లు ప్రిన్సిపాల్ చందా రమణాకర్ తెలిపారు. ఖానాపురంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 152 మందికి 143 మంది హాజరయ్యారు. సంగెంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 239 మందికి 234 మంది విద్యార్థులు పరీక్ష రాసినట్లు చీఫ్ సూపరింటెండెంట్ కుమారస్వామి తెలిపారు. రాయపర్తిలోని శ్రీమల్లెల వెంకటేశ్వర్‌రావు స్మారక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 190 మంది విద్యార్థులకు 188 మంది పరీక్ష రాశారు.

పోలీసుల సహకారంతో సెంటర్‌కు..

నెక్కొండ: ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్ష రాసేందుకు వచ్చిన ఓ విద్యార్థిని చివరి క్షణాల్లో పోలీసుల సహకారంతో పరీక్ష రాసింది. మండలంలోని తోపనపల్లికి చెందిన విద్యార్థి రాజేశ్వరి నెక్కొండలోని మోడల్ స్కూల్‌లో పరీక్ష రాయాల్సి ఉంది. కానీ, బాలిక ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చేరుకుంది. మరో ఐదు నిమిషాలు మాత్రమే సమయం ఉంది. ఈ క్రమంలో అక్కడే విధుల్లో ఉన్న ఎస్సై గమనించి కానిస్టేబుల్ బానోత్ తిరుపతి ద్వారా బాలికను బైక్‌పై మోడల్ స్కూల్‌కు చేర్చారు. గ్రేస్ పీరియడ్‌లో విద్యార్థిని కేంద్రానికి చేరుకొని ఊపిరి పీల్చుకుంది. ఎస్సై మహేందర్, కానిస్టేబుల్ తిరుపతిని అధ్యాపకులు అభినందించారు.

ఢిల్లీలో ఓరుగల్లు నేత ఉత్పత్తులు

చేనేత ఉత్పత్తులను ప్రదర్శిస్తున్న పిట్ట రాధ

పోచమ్మమైదాన్, మార్చి 5: అమృత మహోత్సవంలో భాగంగా దేశ రాజధాని ఢిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో ఓరుగల్లు నేత ఉత్పత్తులను ప్రదర్శించారు. గురువారం నుంచి 9వ తేదీ వరకు జరగనున్న దక్షిణ భారత దేశ ఎగ్జిబిట్లను రాష్ట్రపతి ముర్ముతో పాటు తెలంగాణ నుంచి పాల్గొన్న గవర్నర్ జిష్ణు దేవ్‌వర్మ, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క బుధవారం సాయంత్రం లాంఛనంగా ప్రారంభించారు. ఇందులో ఉత్పత్తులను ప్రదర్శించేందుకు వరంగల్ నుంచి జాతీయ అవార్డు గ్రహీత పిట్ట రాములు, రాష్ట్ర అవార్డు గ్రహీత బైరి నర్సయ్య, వీవర్స్ తరపున పిట్ట రాధకు అవకాశం లభించింది. వీరు కాటన్, జూట్, కలంకారీ దర్రీస్‌ను ప్రదర్శించారు.

స్తంభాన్ని ఢీకొని హెల్పర్ మృతి

రమేశ్(ఫైల్)

గీసుగొండ, మార్చి 5: ద్విచక్ర వాహనం అదుపుతప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టడంతో హెల్పర్ అక్కడికక్కడే మృతి చెందిన ఘటన మండలకేంద్రంలో బుధవారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన ఓరుగంటి రమేశ్ (55) గీసుగొండ సబ్‌స్టేషన్ పరిధిలో హెల్పర్‌గా పని చేస్తున్నాడు. కొమ్మాల జాతరలో విద్యుత్ పనులు ముగించుకొని మధ్యాహ్నం ఇంటికి వచ్చాడు. మరియపురంలో కరెంట్ సమస్య ఉందని స్థానికులు ఫోన్ చేయడంతో బైక్‌పై వెళ్తున్నాడు. ఈ క్రమంలో గ్రామంలోని చర్చి వద్ద అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న స్తంభాన్ని ఢీకొట్టి అక్కడికక్కడే మృతి చెందాడు.

బైక్ ఢీకొని విద్యార్థి..

సాజిద్(ఫైల్)

నెక్కొండ, మార్చి 5: ఎదురెదురుగా స్కూటి, బైక్ ఢీకొని విద్యార్థి మృతి చెందిన ఘటన మండలకేంద్రంలో జరిగింది. ఎస్సై మహేందర్ కథనం ప్రకారం.. నెక్కొండలోని మోడల్ స్కూల్‌లో 9వ తరగతి చదవుతున్న మహ్మద్ సాజిద్(16) బుధవారం మధ్యాహ్నం 12.30 గంటల ప్రాంతంలో స్కూల్ నుంచి తన స్కూటీపై నెక్కొండలోని తమ ఇంటికి వస్తున్నాడు. ఈ క్రమంలో నెక్కొండ నుంచి వెంకటాపురం వెళ్తున్న వెంకటాపురానికి చెందిన చిన్నబోయిన సంతు అతివేగంగా గ్రామ శివారులో స్కూటీని ఢీకొట్టాడు. దీంతో సాజిద్‌కు బలమైన గాయాలయ్యాయి. అతడిని నర్సంపేటకు తరలిస్తుండగా మరణించాడు. మరో ఇద్దరు యువకులు గాయపడ్డారు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

గుడుంబా విక్రయించిన మహిళకు జైలు

ఖానాపురం, మార్చి 5: గుడుంబా విక్రయిస్తూ పదేపదే పట్టుబడిన మహిళకు జైలుశిక్ష విధించారు. నర్సంపేట ఎక్సైజ్ సీఐ నరేశ్‌రెడ్డి కథనం ప్రకారం.. మండల పరిధిలోని నాజీతండాకు చెందిన అజ్మీరా విజయ సారా విక్రయిస్తూ నర్సంపేట ఎక్సైజ్ అధికారులకు పట్టుబడింది. విజయను ఖానాపురం తహసీల్దార్ బైండోవర్ చేశారు. అయినా పద్ధతి మార్చుకోకుండా మరోసారి సారా విక్రయిస్తూ పట్టుబడింది. దీంతో తహసీల్దార్ రాజేశ్ ఆమెకు జైలుశిక్ష విధిస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో జైలుకు తరలించినట్లు సీఐ తెలిపారు.

ఇసుక డంపులు సీజ్

వర్ధన్నపేట, మార్చి 5: ఆకేరువాగు నుంచి అక్రమంగా ఇసుక తరలించేందుకు అక్రమార్కులు ఏర్పాటు చేసుకున్న డంపులను పోలీసులు బుధవారం సీజ్ చేశారు. ఇల్లంద శివారులో ఇసుక డంపులు ఉన్నాయనే సమాచారంతో ఎస్సై బీ చందర్ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు.

నేటి నుంచి ఆర్‌యూబీ బంద్

సంగెం, మార్చి 5: ఎల్గూర్‌రంగంపేట అండర్ రైల్వేబ్రిడ్జి నుంచి రాకపోకలను నేడు నిలిపివేస్తున్నట్లు తహసీల్దార్ రాజ్‌కుమార్ తెలిపారు. ఆర్‌యూబీ రోడ్డుకు మరమ్మతులు చేసేందుకు రైల్వే అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు.

నేడు హనుమకొండలో వాక్‌థాన్

వరంగల్‌చౌరస్తా, మార్చి 5: ఇండియన్ డెంటల్ డేను పురస్కరించుకొని ఇండియన్ డెంటల్ అసోసియేషన్ వరంగల్ విభాగం ఆధ్వర్యంలో గురువారం వాక్‌థాన్ నిర్వహించనున్నట్లు డాక్టర్ రాంప్రసాద్‌రెడ్డి, కార్యదర్శి డాక్టర్ వేణుయాదవ్ తెలిపారు. హనుమకొండ కలెక్టరేట్ నుంచి పబ్లిక్ గార్డెన్స్ వరకు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

రోడ్లు నిర్మించిన తర్వాతే సర్వే చేయాలి

రెండో రోజూ అధికారులను అడ్డుకున్న రైతులు

కరీమాబాద్, మార్చి 5: తమ గ్రామాలకు రోడ్లు నిర్మించాలని రైతులు డిమాండ్ చేశారు. మామునూరు ఎయిర్‌పోర్టు కోసం అవసరమైన భూమిని సర్వే చేసేందుకు బుధవారం నక్కలపల్లి–గుంటూరుపల్లి వచ్చిన అధికారులను పలు గ్రామాల రైతులు మళ్లీ అడ్డుకున్నారు. రంగశాయిపేట నుంచి తమ గ్రామాల మీదుగా ఉన్న రోడ్డును మూసివేస్తామని చెబుతున్నారని, మొదటగా రోడ్లు నిర్మించిన తర్వాతే సర్వే చేపట్టాలని నక్కలపల్లి, గుంటూరుపల్లి, నల్లకుంట, గాడిపెల్లి రైతులు అధికారులను నిలదీశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రజాప్రతినిధులు, అధికారులు జాప్యం చేస్తూ సమస్యను జఠిలం చేస్తున్నారని ధ్వజమెత్తారు. సర్వే చేయమని రెండు రోజుల క్రితమే వెళ్లిన అధికారులు మళ్లీ సర్వేకు రావడం ఏమిటని ప్రశ్నించారు.

చేనేత కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

పోచమ్మమైదాన్, మార్చి 5: హైదరాబాద్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీలో మొదటి సంవత్సరం (2025–26) చేనేత, టెక్స్‌టైల్ టెక్నాలజీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశం పొందేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు చేనేత, జౌళిశాఖ జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ జి.రాఘవరావు తెలిపారు. పదో తరగతి లేదా సమాన పరీక్షలో ఉత్తీర్ణులై, జూలై 1, 2025 నాటికి 23 ఏళ్ల వయస్సు కలిగి ఉండాలని, ఎస్సీ, ఎస్టీలకు 25 ఏళ్ల వరకు అనుమతి ఉందన్నారు. మూడేళ్లపాటు ఆరు సెమిస్టర్లు ఉంటాయని, వరంగల్, భూపాలపల్లి, ములుగు జిల్లాలకు చెందిన అభ్యర్థులు ఏప్రిల్ మొదటి వారంలోగా హైదరాబాద్‌లోని పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వివరాలకు ఓఎస్‌డీ హిమజాకుమార్ 9030079242 సంప్రదించాలని సూచించారు.

చికెన్ పకోడి పంపిణీ చేస్తున్న నిర్వాహకులు

చికెన్ ఫ్రీ

పోచమ్మమైదాన్, మార్చి 5: వరంగల్ పోచమ్మమైదాన్‌లో బుధవారం సాయంత్రం చికెన్ మేళా నిర్వహించారు. దీంతో ప్రజలు ఎగబడ్డారు. ఫ్రీగా చికెన్ పకోడి, కోడిగుడ్లు పంపిణీ చేస్తున్నారని తెలియగానే స్థానికులు, బాటసారులు భారీగా తరలివచ్చి క్యూలో నిలబడ్డారు. ఈ సందర్భంగా 300 కిలోల చికెన్ పకోడి, 2 వేల కోడిగుడ్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఇటీవల కాలంలో చికెన్‌పై వస్తున్న పుకార్లను నమ్మొద్దని, చికెన్ తినడం వల్ల ఎలాంటి హానీ కలుగదని నిర్వాహకులు తెలిపారు.

ఎంపీ కావ్యను సన్మానిస్తున్న నిర్వాహకులు

మహిళా సాధికారతతోనే దేశాభివృద్ధి సాధ్యం

కాశీబుగ్గ, మార్చి 5: మహిళా సాధికారతతోనే దేశాభివృద్ధి సాధ్యమని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. లక్ష్మీపురంలోని వరంగల్ ఛాంబర్ కార్యాలయంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మెగా ఎంఎస్‌ఎంఈ ఔట్‌రీచ్ క్యాంపెయిన్‌ను బుధవారం ఆమె ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఛాంబర్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డి, కార్యదర్శి మడూరి వేదప్రకాశ్, అల్లె సంపత్, బ్యాంక్ జీఎం గుణనంద్‌గామీ, రమేశ్, సత్యం పాల్గొన్నారు.

అధికారులతో సమీక్షిస్తున్న బల్దియా కమిషనర్

దరఖాస్తుల పరిశీలనలో వేగం పెంచాలి

వరంగల్, మార్చి 5: ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుల పరిశీలనలో పురోగతి సాధించాలని కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. బుధవారం ఆమె కార్పొరేషన్ కార్యాలయంలో టౌన్‌ప్లానింగ్ అధికారులతో సమీక్షించారు. ఎల్‌ఆర్‌ఎస్‌పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు బల్దియా ప్రధాన కార్యాలయంతోపాటు కాజీపేట, కాశీబుగ్గ సర్కిల్ కార్యాలయాల్లో హెల్ప్‌డెస్కులు ఏర్పాటు చేయాలన్నారు. సమీక్షలో ఇన్‌చార్జి సిటీప్లానర్ రవీంద్ర రాడేకర్, ఏసీపీ రజిత, నస్రీన్, ఖలీల్, శ్రీనివాస్‌రెడ్డి, ఇర్షాద్ పాల్గొన్నారు.

విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

పర్వతగిరి, మార్చి 5: మండలకేంద్రంలోని ఉన్నత పాఠశాలలో 6, 7, 8వ తరగతి చదువుతున్న 150 మంది విద్యార్థులకు ప్రభుత్వ ఉపాధ్యాయురాలు చందా శోభారాణి–రమేశ్ దంపతులు రూ. 80 వేల విలువైన స్కూల్ బ్యాగులను బుధవారం పంపిణీ చేశారు. ఎంఈవో లింగారెడ్డి, పీఎస్ హెచ్‌ఎం వెంకటరమణారెడ్డి, ఉపాధ్యాయులు మనోహర్, భాస్కర్, రాధాకృష్ణకుమారి, తిరుమల, పరశురాములు, అనిల్‌కుమార్, రాజలక్ష్మి పాల్గొన్నారు.

ఖిలావరంగల్: కోటలో బుధవారం పోలాండ్ పర్యాటకులు సందడి చేశారు. విద్యార్థులతో కలిసి సెల్ఫీ దిగారు.

సకాలంలో పన్నులు చెల్లించాలి

అదనపు కలెక్టర్ సంధ్యారాణి

నర్సంపేట: రికార్డులు పరిశీలిస్తున్న సంధ్యారాణి

నర్సంపేట, మార్చి 5: పట్టణ ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని అదనపు కలెక్టర్, నర్సంపేట మున్సిపల్ ప్రత్యేక అధికారి సంధ్యారాణి కోరారు. బుధవారం సాయంత్రం ఆమె పట్టణంలోని పురపాలక సంఘం కార్యాలయంలో అధికారులతో సమీక్షించారు. తొలుత రికార్డులను పరిశీలించారు. పట్టణ ప్రజలు ఇంటి, నల్లా, ట్రేడ్ లైసెన్స్ చెల్లించాలని కోరారు. వేసవి దృష్ట్యా పట్టణంలోని అన్ని వార్డుల్లో నీటి సమస్య తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వార్డు ఆఫీసర్లు 24 వార్డులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. చేతిపంపులు, మంచినీటి బావులు, నల్లాల ద్వారా రోజు విడిచి రోజు ప్రజలకు తాగునీరు సరఫరా చేయాలన్నారు. పారిశుధ్యం, వీధిలైట్ల సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఎల్‌ఆర్‌ఎస్ 2020లో రూ. 1000 చెల్లించి రసీదు పొందిన వారు సరైన పత్రాలతో కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్క్‌లో సంప్రదించి రెగ్యులైజేషన్ చేయించుకోవాలన్నారు. సమీక్షలో ఐసీ మేనేజర్ సంపత్, జేఏవో రజిని, ఏఈ రాజేశ్, టీపీవో వీరస్వామి, టీపీఎస్ సంధ్యారాణి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, జూనియర్ అసిస్టెంట్ కిరణ్ పాల్గొన్నారు.

మిల్లర్లు సీఎమ్మార్ పూర్తి చేయాలి

ఖానాపురం: రైస్ మిల్లర్లు పెండింగ్‌లో ఉన్న సీఎమ్మార్‌ను పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ సంధ్యారాణి సూచించారు. మండలకేంద్రంలోని బుధవారం ఎస్‌డబ్ల్యూసీ గోదాములు, అదేవిధంగా శ్రీనివాస రైస్ మిల్లును ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సూచనలు చేశారు. ఆమె వెంట డీసీఎస్‌వో కిష్టయ్య, డీఎం సంధ్యారాణి, డీటీ సంధ్యారాణి, ఆర్ఐ స్వామి, రికార్డ్ అసిస్టెంట్ ఐలేశ్, స్వామి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలపై బల్దియా కొరడా

హంటర్‌రోడ్డులోని చారుమతికి సంబంధించిన అక్రమ నిర్మాణాలు తొలగిస్తున్న అధికారులు

వరంగల్, మార్చి 5: అక్రమ నిర్మాణాలపై గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ అధికారులు కొరడా ఝులిపించారు. హంటర్‌రోడ్డులోని సర్వే నంబర్ 125సీలోని స్థలంపై ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగ, మంద జ్యోతి, ఇద్దయ్యకు నగరానికి చెందిన నంబూరి చారుమతి మధ్య వివాదం నడుస్తున్నది. తమ స్థలంలోని 400 గజాలను ఆక్రమించి నిర్మాణం చేపట్టారని చారుమతి హైకోర్టులో కేసు వేశారు. దీనిపై విచారించిన హైకోర్టు మంద కృష్ణ చేపట్టిన అక్రమ నిర్మాణాలను తొలగించాలని గ్రేటర్ అధికారులను ఆదేశించారు. దీంతో అధికారులు జనవరిలో అక్రమ నిర్మాణాలు కూల్చివేశారు. అలాగే, మంద కృష్ణ తమకు సంబంధించిన స్థలంలో చారుమతి అక్రమ నిర్మాణాలు చేపట్టారని హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన కోర్టు చారుమతి చేపట్టిన అక్రమ నిర్మాణాలను తొలగించాలని గ్రేటర్ అధికారులను ఆదేశించారు. దీంతో బుధవారం టౌన్ ప్లానింగ్ అధికారులు సర్వే నంబర్ 125సీలోని చారుమతికి చెందిన అక్రమ నిర్మాణాలను తొలగించారు.

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర
बैंक ऑफ महाराष्ट्र Bank of Maharashtra भारत सरकार का उद्यम एक परिवार एक बैंक
జోనల్ కార్యాలయం: ఇం.నెం. 4-3-448 నుండి 460 & 465 నుండి 468, మొదటి అంతస్తు, వినూత్న పిట్టీస్ మెజెస్టీ, గోపాల్ బాగ్, బ్యాంక్ స్ట్రీట్ దగ్గర, కోఠి, హైదరాబాద్.
స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6)కు నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీ–కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ–వేలం అమ్మకం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తాకట్టు పెట్టిన/ఛార్జ్ చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులు **బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, సెక్యూర్డ్ క్రెడిటార్** యొక్క అధీకృత అధికారిచే **నిర్మాణాత్మక/భౌతిక/లాంఛనప్రాయ** స్వాధీనం చేసుకున్నవి దిగువ తెలిపిన రుణగ్రహీత(లు)/హామీదారు(లు) నుండి **బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర**, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు ఉన్న బకాయి మొత్తం + దానిపై వర్తించని వడ్డీ మరియు భవిష్యత్ వడ్డీ ప్లస్ ఖర్చులు మరియు ఇతర చార్జీలు రాబట్టుకొనుట కొరకు **"ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అదే"** ప్రాతిపదికన **21-03-2025**న విక్రయించబడతాయని ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది.

క్ర.సం.	రుణగ్రహీత మరియు హామీదారు పేరు	బకాయి మొత్తం
1	**1) M/s మెడ్‌ఫిన్ ఫార్మా సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్,** #ఇం.నెం. 9-10-48, పిన్నవారివీధి, వరంగల్, తెలంగాణ-506 002. **2) శ్రీ మీరిపెల్లి కమలాకర్ (డైరెక్టర్, తనఖాదారు & హామీదారు),** నివాసం: ఇం.నెం. 9-10-48, పిన్నవారివీధి, వరంగల్, తెలంగాణ-506 002. **3) శ్రీమతి మీరిపెల్లి ఉమాదేవి (డైరెక్టర్ & హామీదారు),** నివాసం: ఇం.నెం. 9-10-48, పిన్నవారివీధి, వరంగల్, తెలంగాణ-506 002.	**రూ. 1,95,89,330/- (ఒక కోటి తొంబై ఐదు లక్షల ఎనభై తొమ్మిది వేల మూడు వందల ముప్పై రూపాయలు మాత్రమే)** + దానిపై వర్తించని వడ్డీ మరియు భవిష్యత్ వడ్డీ ప్లస్ ఖర్చులు మరియు ఇతర చార్జీలు.
	స్థిరాస్తి వివరణ: 1) తెలంగాణ-506 002,వరంగల్, దుర్గేశ్వర స్వామి గుడి వీధి వద్దగల 74.77 చ.గజాల మొత్తం విస్తీర్ణానికి కార్పొరేషన్ నెం. 9-10-48, కొత్త నెం. 9-10-47కి అనుగుణంగా మున్సిపల్ నెం. 9/600 పాత గల ఇల్లు మరియు ఖాళీ స్థలం యావత్తు మరియు **సరిహద్దులు: ఉత్తరం:** తోర్నాల భద్రయ్య ఇల్లు, **దక్షిణం:** డి.రాజయ్య మరియు ఇతరుల ఇల్లు, **తూర్పు:** బెజుగం సంగయ్య మిగిలిన ఇల్లు, **పడమర:** రోడ్.	
	రిజర్వు ధర: రూ. 66,84,000/-	**బయానా (EMD): రూ. 6,68,400/-**
	స్థిరాస్తి వివరణ: 2) తెలంగాణ-506 002,వరంగల్, కరీమాబాద్ వద్దగల విస్తీర్ణం 329.72 చ.గజాల నివాసపు ఇం.నెం. 17/198 (పాత), 17-2-536 (కొత్త) యావత్తు మరియు **సరిహద్దులు: ఉత్తరం:** 20 అ. వెడల్పు రోడ్, **దక్షిణం:** గొడుగు వైకుంఠం ఇల్లు, **తూర్పు:** 20 అ. వెడల్పు రోడ్, **పడమర:** రాగం సులోచన ఇల్లు మరియు ఖాళీ స్థలం.	
	రిజర్వు ధర: రూ. 59,59,200/-	**బయానా (EMD): రూ. 5,95,920/-**

పైన తెలిపిన రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు సెక్యూరిటైజేషన్ యాక్ట్‌లోని సెక్షన్ 13(8) (6) క్రింద ఆవశ్యకమైన ఈ ప్రచురణ 15 రోజుల ప్రకటన కూడా.
అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ https://www.bankofmaharastra.in; https://ebkray.in/eauction-psbలో ఇచ్చిన లింక్‌ని చూడండి. సంప్రదించు నెం. 7001580134, 9644974398.

గమనిక: స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు లేదా చట్టప్రకారం వర్తించు ఏవేని ఇతర ఖర్చులు వంటి కన్వేయన్స్ నిమిత్తం చెల్లించబడు అన్ని ఛార్జీలు, ఫీజులు గెలుపొందిన బిడ్డరే భరించాలి. అన్ని చట్టబద్ధమైన/చట్టబద్ధతలేని బకాయిలు, పన్నులు, రేట్లు, అస్సెస్‌మెంట్లు, ఛార్జీలు/ఫీజులు మొ||వి గెలుపొందిన బిడ్డరే బాధ్యత వహిస్తారు.

ప్రదేశం: హైదరాబాద్, తేది: 04-03-2025. సం/– అధీకృత అధికారి & చీఫ్ మేనేజర్, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లినర్
SepTeK
★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్పర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326545

WANTED
★OT-TECHNICIANS (Exp.), PHARMACY (Exp.), LAB-TECHNICIANS (Exp.), DHOBI Worker & Computer Operators. Cont: Guardian Hospital, Mulugu 'X' Road, Wgl. 12 to 2 pm.
NTW-488

★లేడీ టెలికాలర్స్, బ్యాగ్రౌండ్ పెయింటర్స్, కార్టూన్స్ వేసే ఆర్టిస్టులు వెంటనే కావలెను. సంప్రదించండి: 8074288199, హైదరాబాద్.
NT-329857

CHANGE OF NAME
★I, **SURINENI SHYLAJA,** H.No. H.No. 31-3-2244, Shyamala Durgadas Colony, Behind Shyamala Gardens, 100 fts. Road, Waddepally, Hanamkonda, Hanumakonda District-506370 T.G., Have changed my name from **HARIDASYAM SHYLAJA** to **SURINENI SHYLAJA** for all Purposes.
NTW-000

CHANGE OF NAME
★I, **PULLA SONY** W/o **GODISELA PRAKASH,** R/o H.No. 2-11-493, Near Masjid, Vidyaranyapuri, Dist. Hanamkonda, TG– 506009. Here by declaring that I have Changed my name from **SONY GODISELA** to **PULLA SONY** for all Purposes.
NTW-000

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

CHANGE OF NAME
I, **CHEERLA SHYAM** R/o. H.No. 5-11-1082, Pochammakunta, Naimnagar, Hanamkonda, Hanumakonda Dist. My name Changed from **SHYAM SHEERLA** to **CHEERLA SHYAM** for all purposes.

CHANGE OF NAME
I, **HAFSA KULSUM** R/o. H.No.30-2-968, Nehrunagar, Madikonda Village, Kazipet Mandal, Hanumakonda Dist., 506 142, My name Changed from **GAJAWELLI SHIRISHA** to **HAFSA KULSUM** for all purposes.

CHANGE OF NAME
★I, **THATIKONDA ANUSHA** R/o H.No. 3-10-31/1, Reddy Colony, Hanamkonda Mandal, Hanumakonda Dist., 506 001. Here by declaring that I have Changed my name from **ALLENKI HARSHINI, W/o. ALLENKI NAVEEN** to **THATIKONDA ANUSHA** for all Purposes.
NTW-000

CHANGE OF NAME
★I, **ALLENKI NAVEEN,** H.No. 3-10-31/1, Reddy Colony, Hanumkonda, Hanumakonda District-506001. T.G., Have changed my name from **KUMAR A NAVEEN** to **ALLENKI NAVEEN** for all Purposes.
NTW-000

CHANGE OF NAME
★I, **DUMPALAPELLI BHASKER** H.No. H.No. 6-3-132, Brahamanwada, Near Vidyaniketan High School, Hanamkonda, Hanumakonda District-506001 T.G., Have changed my name from **BHASKAR RAMLU DUMPAL PILLI** to **DUMPALAPELLI BHASKER** for all Purposes.
NTW-000

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం: 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565